● 7 వరకు ఐసెట్ దరఖాస్తుల గడువు

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఐసెట్ దరఖాస్తుల గడువును ఈనెల 7 వరకు పొడిగించినట్టు టీఎస్ ఐసెట్ కన్వీనర్, ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.250 ఆలస్య రుసుముతో ఈనెల 17, రూ.500తో 27 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇచ్చారు. జూన్ 5, 6 తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనున్నది. ఈనెల 28 నుంచి హాల్‌టికెట్లను విడుదల చేస్తారు.

● ఐఐటీ, నీట్‌పై ఉచిత గైడెన్స్

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై ఉచిత కెరీర్ గైడెన్స్ ఇవ్వనున్నట్టు మెటామైండ్ అకాడమీ చైర్మన్ ఏ మనోజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఐఐటీయన్స్, డాక్టర్లతో ప్రతి రోజు ఉచిత కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాల కొరకు దోమల్‌గూడ రామకృష్ణమఠం పక్కనున్న తమ అకాడమీలో సంప్రదించవచ్చన్నారు.

● టీఎస్ ఈసెట్ హాల్‌టికెట్ల డౌన్‌లోడింగ్ షురూ

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): డిప్లొమా, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఈసెట్ పరీక్ష ఈనెల 6న జరగనున్నది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. ఓయూ అధికారులు బుధవారం హాల్‌టికెట్లు విడుదల చేశారు. ఏపీలో 7, హైదరాబాద్‌లో 44, జిల్లాల్లో 48 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తెలిపారు.

● భాషాపండితులకు టెట్ మినహాయింపుపై హర్షం

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గ్రేడ్-2 భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు పొందేందుకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చినట్టు పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి. 23-9-2010కి ముందు నియమితులైన తెలుగు, హిందీ, ఉర్దూ భాషాపండితులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు దక్కే అవకాశముందని అభిప్రాయపడ్డాయి. ఈ వేసవినే పదోన్నతులు కల్పించాలని కోరాయి.

● కాంగ్రెస్ పాలనలో టీచర్లకూ నిరాశే

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో ఉపాధ్యాయులకు నిరాశే మిగిలిందని పీఆర్టీయూ (తెలంగాణ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య, ఎస్ భిక్షంగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏదో జరుగుతుందని భావించిన ఉపాధ్యాయుల బిల్లులెన్నో పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవులు, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరుచేయాలని డిమాండ్ చేశారు.

● హైసియా నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 1 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రశాంత్ నాదెండ్ల ఎన్నికయ్యారు. మాదాపూర్‌లోని సంస్థ ఆఫీసులో రెండేండ్ల పదవీకాలానికి పూర్తిస్థాయి కమిటీ సభ్యులను నియమించారు. ఉపాధ్యక్షులుగా బిపిన్ పెండ్యాల, ప్రధాన కార్యదర్శిగా లింగిరెడ్డి రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా ఇసాక్ రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా వినయ్ అగర్వాల్, సభ్యులుగా జితేంద్ర చక్రవర్తి, హరి భరద్వాజ్, ఎన్ జయరాం, కిశోర్ బొర్రా, ఎం రామ్మోహన్, ఫణి పటమట, రఘు బొద్దుపల్లి, వేదం సాయిరాంప్రభు, లంకాస్రవంతి నియమితులయ్యారు.

● దేవాదాయ శాఖకు 58 కోట్లు విడుదల

హైదరాబాద్, మే 1(నమస్తే తెలంగాణ): దేవాదాయ శాఖ పరిధిలోని వివిధ పథకాల అమలు కోసం 2024-25 బడ్జెట్ నుంచి రూ.58.22 కోట్లను విడుదల చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో కామన్‌గుడ్ ఫండ్(సీజీఎఫ్) కోసం రూ.13.33 కోట్లు, అర్చకుల వేతనాలకు రూ.28.23 కోట్లు, ఆలయాల అభివృద్ధి కోసం రూ.16.67 కోట్లను కేటాయించింది.

● ప్రతిభ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న ప్రతిభ అవార్డులు ఇవ్వనున్నట్టు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. ఆసక్తిగల వారు తమ దరఖాస్తులను పర్యావరణ విద్యా విభాగం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ఏ-3 ఇండస్ట్రియల్ ఎస్టేట్, పర్యావరణ భవన్, సనత్‌నగర్ హైదరాబాద్ 500018 అడ్రస్‌కు మే 15లోగా అందజేయాలని కోరారు. వివరాలకు సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూజీ ప్రసన్నకుమార్ 9849908831, సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ బీ నాగేశ్వరరావు 9177303127ను సంప్రదించాలని సూచించారు.

● లోన్‌యాప్ వేధింపులతో యువకుడి ఆత్మహత్య

కరీమాబాద్, మే1: లోన్‌యాప్ వేధింపులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన వరంగల్ నగరంలో బుధవారం వెలుగుచూసింది. వరంగల్ నగరంలోని మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన కమ్మంపాటి విష్ణువర్ధన్ (23) ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. క్రెడిట్ కార్డులు, వివిధ యాప్స్ నుంచి రుణాలు తీసుకున్నాడు. లోన్లు చెల్లించాలంటూ లోన్‌యాప్‌ల సిబ్బంది వేధిస్తున్నట్టు సమాచారం. వారి వేధింపులు తట్టుకోలేక మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

● టేక్మెట ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మృతి

పాలకుర్తి, మే 1: 41 ఏండ్ల సుదీర్ఘ అజ్ఞాతవాసం చేసిన చీమల నర్సయ్య, అలియాస్ జోగన్న (66) మంగళవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం టేక్మెటలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామానికి చెందిన నర్సయ్య.. ఇదే గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ పొన్నం రామలింగ హత్యలో నిందితుడిగా ముద్రపడ్డాడు. 1983లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. గడ్చిరౌలి దండకారణ్యంలో మాద్యగోండు జాతి ప్రజలతో కలిసి పీడిత ప్రజల కోసం పోరాడాడు. మాద్యగోండు జాతి మహిళా మావోయిస్టును వివాహం చేసుకున్నాడు.

● బతికున్న యువతికి శ్రద్ధాంజలి

మద్దూరు(ధూళిమిట్ట), మే 1: ప్రేమ వివాహం చేసుకున్న ఓ యువతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ బుధవారం సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం బెక్కల్ గ్రామంలో ఫ్లెక్సీలు వెలిశాయి. గ్రామానికి చెందిన తౌటి స్రవంతి అదే గ్రామానికి చెందిన పులి వినయ్‌ని కొన్నేండ్లుగా ప్రేమిస్తున్నది. వీరి పెండ్లికి కుటుంబసభ్యులు నిరాకరించడంతో స్రవంతి వారం క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఏప్రిల్ 28న స్రవంతి తాను ప్రేమించిన వినయ్‌ని వివాహం చేసుకుంది. తమకు రక్షణ కల్పించాలని ఇరువురు పోలీసులను ఆశ్రయించారు. స్రవంతి ప్రేమ వివాహం చేసుకోవడం ఇష్టం లేక కుటుంబసభ్యులే ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

● ఆఫ్‌లైన్‌లో గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలు

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-1 పోస్టుల భర్తీకోసం ఆన్‌లైన్ విధానంలో కాకుండా.. 'ఓఎంఆర్ బేస్డ్ ఆఫ్‌లైన్' విధానంలో ప్రాథమిక పరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్) నిర్వహించనున్నట్టు బుధవారం టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. జూన్ 9న ప్రాథమిక పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. 563 పోస్టులకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారు.

● 'దిశ' కమిషన్ నివేదికపై స్టే

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం చటాన్‌పల్లిలో 2019 డిసెంబర్ 6న జరిగిన దిశ లైంగికదాడి కేసు నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపై సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ వీఎస్ సిర్పూర్కర్ ఆధ్వర్యంలోని కమిషన్ సమర్పించిన నివేదిక అమలును హైకోర్టు నిలిపివేసింది. తదుపరి ఉత్తర్వులు జారీచేసే వరకు కమిషన్ నివేదిక అమలును నిలిపివేస్తున్నట్టు బుధవారం జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోరాదని మరో మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు.

● కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలి

ఐనవోలు, మే1: ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో మార్చి నెలలో ఇద్దరు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను బుధవారం మానవ హక్కుల వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వనపాకల దిలీప్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బదావత్ రాజు కలిసి వివరాలు సేకరించారు.

బీజేపీకి 200 సీట్లు కష్టమే!

ఉత్తరాది రాష్ట్రాల్లో కమలానికి ఎదురుగాలి

మహారాష్ట్ర, బీహార్‌లో ఎన్డీయే అస్తవ్యస్తం

- దక్షిణాదిలో 2019కి మించి పరాభవం
- కర్ణాటకలో కూటమిపై 'ప్రజ్వల్' బాంబు
- దేశవ్యాప్త ప్రభావం చూపనున్న 'రాజకీయ' అరెస్టులు
- బీజేపీ అంతర్గత సర్వేల్లోనూ ఇదే ఫలితం
- పరువు దక్కించుకునేందుకే '400 పార్' నినాదం
- రెండు దశల పోలింగ్ తర్వాత నినాదం పక్కకు

బీజేపీకి 370 సీట్లు, 400 సీట్లు గోవిందా. ఈసారి 200 సీట్లు కూడా దాటవు.
– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

బీజేపీకి 200 సీట్లు కూడా రావు. నకిలీ సర్వేలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. వాటిని పట్టించుకోకండి
– టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ

క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ మాదిరిగా ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నారు. ఈవీఎంలు, ఫిక్సింగ్ లేకపోతే 180 సీట్లు కూడా రావు
– రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా రైతులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలు మోదీ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయి. ఈసారి 180 సీట్లు దాటవు
– ప్రియాంకాగాంధీ

2019 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 'బీజేపీ అబ్ కి బార్ 75 పార్' అంటూ గప్పాలు కొట్టింది. చివరికి 40 సీట్ల దగ్గరే ఆగిపోయింది. ఈసారి కూడా 400 సీట్లు దాటుతామని చెప్పుకుంటున్నా 200 సీట్లు కూడా రావు
– అభయ్ సింగ్ చౌతాలా, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ)

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): 'అబ్ కీ బార్.. 400 పార్'- ఇది లోక్‌సభ ఎన్నికల ప్రారంభానికి ముందు బీజేపీ హోరెత్తించిన నినాదం.రెండు దశల పోలింగ్ తర్వాత ఆ పార్టీ కనీసం ఆ పదం కూడా ఉచ్చరించడం లేదు. దీనిని బట్టే దేశంలో బీజేపీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. బీజేపీ చెప్తున్నట్టు 400 కాదు.. కనీసం 200 కూడా దాటవనేది ప్రతిపక్ష నేతలు,రాజకీయ విశ్లేషకుల అంచనా. 2014లో బీజేపీ 428 స్థానాల్లో పోటీచేసి 282 సీట్లు గెలుచుకున్నది. 2019లో 436 సీట్లలో పోటీ చేసి 303 సీట్లు సాధించింది. బీజేపీకి గట్టి పట్టున్న రాష్ట్రాల్లో 330 ఎంపీ సీట్లు ఉండగా, ఇందులో 300 సీట్లు అంటే దాదాపు 80% గత ఎన్నికల్లోనే ఆ పార్టీ ఖాతాలో చేరాయి. అక్కడ ఈసారి స్థానికంగా నెలకొన్న పరిస్థితులు బీజేపీకి ప్రతికూలంగా మారే అవకాశాలు ఉన్నాయని చెప్పన్నారు. బీజేపీని పెద్దగా పట్టించుకోని ఇతర రాష్ట్రాల్లో ఈసారి పెద్దగా మార్పు కనిపించడం లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో 2019లో వచ్చిన సీట్లు నిలబెట్టుకోవడమే కత్తిమీద సాముగా మారింది.

ఉత్తరాదిన ఎదురుగాలి..

తిరుగుబాటన ఈశాన్య రాష్ట్రాలు

- బీజేపీకి గట్టిపట్టున్న ఉత్తరాది రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్ వంటివి ప్రధానమైనవి. యూపీలో 80 సీట్లు ఉంటే, 2019లో ఆ పార్టీ ఏకంగా 62 స్థానాలు సాధించింది. ఈసారి రామ మందిర నిర్మాణంతో సీట్లు పెరుగుతాయని తొలుత బీజేపీ భావించినప్పటికీ, ఇప్పుడు ఆ వాతావరణం కనిపించడం లేదు. స్థానిక సమస్యలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
- గుజరాత్, మధ్యప్రదేశ్‌లో ఈసారి కలిసొచ్చేలా కనిపిస్తున్నా.. రాజస్థాన్‌లో కాంగ్రెస్ బలంగా ఉన్నది. రాజస్థాన్‌లో ఈసారి 15 సీట్ల వరకే పరిమితం కావొచ్చనే అంచనాలున్నాయి.
- మహారాష్ట్రలో ఏక్‌నాథ్ శిండే వ్యవహారం, అజిత్‌పవార్‌తో ఎన్సీపీలో చీలిక తేవడం వంటివి ప్రతికూలంగా మారనున్నాయి. పైగా వారికి పొత్తులో నాలుగైదు సీట్లు విదిల్చడం ఆగ్రహానికి దారి తీస్తున్నది. శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే ప్రభావం గట్టిగా ఉన్నదని, బీజేపీ సగం సీట్లు కోల్పోవచ్చనే అంచనాలున్నాయి.
- బీహార్‌లో నితీశ్‌కుమార్ ఇష్టం వచ్చినట్టు పొత్తులు పెట్టుకొని, ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుండటం పెద్ద మైనస్‌గా మారనున్నది.
- హర్యానాలో గతంలో 10కి 10 బీజేపీ గెలుచుకున్నది.ఈసారి మనోహర్‌లాల్ కట్టర్ ప్రభుత్వం అర్ధంతరంగా రాజీనామా చేయడం, జేజేపీతో వివాదం వంటివి ప్రభావం చూపుతాయని అంటున్నారు.
- జార్ఖండ్‌లో గతంలో 14కు 11 సీట్లు బీజేపీ గెలుచుకున్నది. కానీ, ఈసారి ఆ రాష్ట్ర సీఎం హేమంత్‌సోరెన్‌ను అరెస్ట్ చేయడంతో బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, భారీగా ఎదురుదెబ్బ తప్పదని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. హేమంత్‌సోరెన్ అరెస్ట్ జార్ఖండ్‌కే పరిమితం కాదని.. దేశవ్యాప్తంగా ఎస్టీల ప్రాబల్యం ఉన్న రాష్ట్రాలన్నింటిలో బీజేపీకి ప్రతికూలంగా మారే అవకాశాలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.
- ఢిల్లీలో గత ఎన్నికల్లో బీజేపీ 7కి 7 గెలుచుకున్నది. కానీ, ఈసారి కేజ్రీవాల్ అరెస్ట్ తీవ్ర ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.
- అస్సాంలో గతంలో 14కు 9 సీట్లు బీజేపీకి వచ్చాయి. కానీ ఈసారి సీఏఏ ప్రభావం చూపుతుందని, సీట్లు తగ్గుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
- ఉత్తరాదిలో పశ్చిమబెంగాల్, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలు బీజేపీకి కొరకరాని కొయ్యగా ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఈసారి పెద్దగా మార్పేమీ ఉండకపోవచ్చని భావిస్తున్నారు.
- పంజాబ్‌లోనూ కేజ్రీవాల్ అరెస్ట్ ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు.
- ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్ అల్లర్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నదని, అక్కడ ఒకటిరెండుకు మించి రాకపోవచ్చనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

కొత్తగా కలిసొచ్చే అంశాలేమీ లేవు

గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు గెలుచుకోగా.. రాజీనామాలు, ఎంపీల మరణాలు, ఉప ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలతో 14 స్థానాలు కోల్పోయింది. ప్రస్తుతం ఆ పార్టీకి లోక్‌సభలో 289 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మోదీ చెప్పినదాని ప్రకారం సొంతంగా బీజేపీ 370 సీట్లు గెలుచుకోవాలంటే, 81 సీట్లు అదనంగా రావాలి. అందుకు బీజేపీకి రామమందిరం మినహా అనుకూల అంశాలేమీ కనిపించడం లేదు. ఇదే సమయంలో బీజేపీకి ప్రతికూలంగా మారే అంశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. పెట్రోల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం, నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడి నడ్డి విరగడం, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, గిట్టుబాటు ధరకు హామీ లేకపోవడం, రైతు ఆత్మహత్యలు, ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం, డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడం, రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయితీలు తీర్చకుండా చోద్యం చూడటం, బీజేపీ పాలిత రాష్ట్రాలపై ప్రేమ, విద్యుత్తు సంస్కరణల పేరుతో ఉచిత విద్యుత్తుకు ఎగనామం పెట్టడం, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం, సెస్సులు పిండుకోవడం.. ఇలా అనేక వ్యతిరేక అంశాలు ఉన్నాయని చెప్తున్నారు. ఇక బీజేపీతో స్నేహం అంటేనే పార్టీలు భయపడే పరిస్థితి దాపురించింది. ఎన్డీయేలో చేరితే పార్టీ ఖతమైనట్టేనని అకాలీదళ్, శివసేన వంటివి ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి చిన్నాచితకా పార్టీలతో కూటమి ఏర్పాటు చేసింది. పేరుకు 23 పార్టీల కూటమి అయినా.. జేడీయూ, టీడీపీ, ఏక్‌నాథ్ శిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తప్ప మిగతా పార్టీలు కనీసం నాలుగైదు స్థానాల్లో కూడా పోటీ చేయలేని స్థాయిలో ఉన్నాయి.

దక్షిణాదిలో సవాల్

దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక మినహా మిగతావన్నీ బీజేపీకి కొరకరాని కొయ్యగా ఉన్నాయి. కర్ణాటకలో మొత్తం 28 సీట్లకుగానూ బీజేపీకి 2019లో 25 స్థానాలు గెలుచుకున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, ఎన్డీయే కూటమిపై 'సెక్స్ స్కామ్' పిడుగుపాటుగా మారనున్నది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో గతంలో మాదిరిగానే ఖాతా తెరువకపోవచ్చని అంటున్నారు. తెలంగాణలో సిట్టింగ్ స్థానాలు నిలబెట్టుకోవడానికే కష్టపడుతున్న పరిస్థితి. గతంలో దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి 30 సీట్లు రాగా.. ఈసారి సగానికి పడిపోవచ్చని భావిస్తున్నారు.

అతి ప్రచారం.. మైండ్‌గేమ్

సాధారణంగా బీజేపీ అంటేనే 'అతి ప్రచారం' చేస్తుందని, 'మైండ్‌గేమ్' ఆడుతుందనే భావన ప్రజల్లో ఉన్నది. 2004లోనూ 'భారత్ వెలిగిపోతున్నది' అంటూ అతి ప్రచారం చేసి బొక్కబోర్లా పడిందని, ఈసారి కూడా అదే పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఎన్నికలు వచ్చి న ప్రతిసారీ 56 ఇంచుల ఛాతీ వంటి నినాదాలు, చైనా, పాకిస్థాన్ వాదాలు తీసుకొచ్చి పబ్బం గడుపుకుంటున్నారని చెప్తున్నారు. ఈసారి ఆ ఎత్తుగడలు ఫలించే అవకాశాలు లేవని చెప్తున్నారు. రెండు దశల పోలింగ్ తర్వాత బీజేపీ అంతర్గత సర్వేల్లోనూ ఇదే తరహా ఫలితం వచ్చినట్టు వార్తలు వస్తున్నా యి. అందుకే మొదట్లో '400 సీట్లు' అంటూ ప్రచారం చేసిన బీజేపీ.. ఇప్పుడు గప్‌చుప్ అయ్యిందని చెప్తున్నారు. పైగా పూర్తిగా 'హిందుత్వ' అజెండాను ఎత్తుకొన్నారని గుర్తుచేస్తున్నారు.

సంగారెడ్డిలో బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు

- మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే తనిఖీలు
- దాడులను ఖండించిన సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్

పోతిరెడ్డిపల్లిలో వైస్‌చైర్మన్ లతా విజయేందర్‌రెడ్డి నివాసం వద్ద పహారా కాస్తున్న పోలీసులు

సంగారెడ్డి, మే 1(నమస్తే తెలంగాణ): ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు మొదలయ్యాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సంగారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మన్ లతా విజయేందర్ రెడ్డి నివాసంలో బుధవారం ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెండు బృందాలుగా వచ్చిన ఐటీ అధికారులు.. లతా విజయేందర్‌రెడ్డి నివాసం, ఆమె భర్త విజయేందర్‌రెడ్డికి చెందిన వ్యాపార కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. రాత్రి వరకు ఐటీ సోదాలు కొనసాగాయి. సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లికి చెందిన విజయేందర్‌రెడ్డి బీఆర్ఎస్‌లో ఉన్నారు. విజయేందర్‌రెడ్డి భార్య లతా విజయేందర్‌రెడ్డి ప్రస్తుతం సంగారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. లతా, విజయేందర్‌రెడ్డి ఇద్దరు బీఆర్ఎస్‌లో కీలకంగా పనిచేస్తున్నారు. విజయేందర్‌రెడ్డి దంపతులను పార్టీ మారాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు. వారి ఒత్తిళ్లకు తలొగ్గకుండా విజయేందర్‌రెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇది మింగుడు పడని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఫిర్యాదు మేరకు ఐటీ అధికారులు బుధవారం దాడులు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

ఓటమి భయంతోనే ఐటీ దాడులు: సంగారెడ్డి ఎమ్మెల్యే

మెదక్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమైందని, ఓటమి భయంతోనే బీజేపీ ఐటీ దాడులకు పాల్పడుతున్నదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సీడీసీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి ఆరోపించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మన్ లతా విజయేందర్‌రెడ్డిపై ఐటీదాడులను వారు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో బీజేపీ ఐటీ శాఖను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నేతలను లొంగదీసుకునే ప్రయత్నం చేయటం సిగ్గుచేటని పేర్కొన్నారు.

జనగామ మున్సిపల్ కమిషనర్‌ను నిలదీస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మేడే రోజే కార్మికులకు అవమానం

- తాగుబోతులంటూ సంబోధించిన జనగామ మున్సిపల్ కమిషనర్
- ఆందోళనకు దిగిన కార్మిక సంఘాలు

జనగామ, మే 1 (నమస్తే తెలంగాణ) : ఓ వైపు కార్మిక దినోత్సవం జరుగుతుంటే.. మరోవైపు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పారిశుద్ధ్య కార్మికులను అవమానకర రీతిలో నోటి దురుసుతనంతో మాట్లాడారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం విధులకు రాలేమని, తప్పనిసరైతే మధ్యాహ్నం 3 గంటలకు హాజరవుతామని చెబితే.. 'ఆ టైమ్‌లో మీరు తాగి ఉంటారు' అంటూ కార్మికులను తాగుబోతులుగా చిత్రీకరించారు. పైగా ఆదేశాలు పాటించకపోతే విధుల్లోంచి తొలగించి కొత్తవారిని పెట్టుకొంటానంటూ పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ భయపెట్టే రీతిలో వ్యవహరించారు. ఇదే విషయమై కార్మిక సంఘాల నాయకులు కమిషనర్‌కు ఫోన్ చేసి అడిగితే వారిపట్ల కూడా అభ్యంతరకరంగా మాట్లాడారు. దీంతో కార్మికులు కమిషనర్ చాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. అంతటితో ఆగకుండా సదరు నాయకులు కార్మికులతో కలిసి కమిషనర్ చాంబర్‌లోకి దుసుకెళ్లి ఆయనను నిలదీశారు. ఎన్నికల విధుల పేరిట తమ హక్కులను కాలరాస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

ఆస్తి అంజన్నకు రాసిస్తా

- కొడుకు చూసుకోవట్లేదని పత్రాలు స్వామివారి హుండీలో వేసేందుకు తండ్రి యత్నం

చిన్నకోడూరు, మే 1: తనను కన్న కొడుకు సరిగా చూసుకోవడం లేదని ఓ తండ్రి మనస్తాపం చెందాడు. ఈ మేరకు తన యావదాస్తిని కొండగట్టు అంజన్న ఆలయానికి రాసిచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో బుధవారం కొండగట్టు ఆలయానికి వెళ్లి ఆస్తికి సంబంధించిన పత్రాలను హుండీలో వేయడానికి ప్రయత్నిస్తుండగా పూజారులు గమనించారు. అలా వేస్తే చెల్లదని పూజారులు చెప్పడంతో బాపురెడ్డి వెనక్కి తగ్గాడు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కప్పెర బాపురెడ్డికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు. అందరికీ వివాహాలు జరిపించాడు. ప్రవీణ్‌రెడ్డి భార్య, పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. బాపురెడ్డి భార్య లక్ష్మి సొంతూరులో ఉంటున్నది. కొన్నేండ్ల నుంచి బాపురెడ్డి హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో తనను ఎవరూ సరిగా చూడటం లేదని ఇటీవల గ్రామానికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. తన ఆస్తిని కొండగట్టు అంజన్న ఆలయం పేరిట పట్టా చేయిస్తానని పట్టా పత్రాలతో బుధవారం కొండగట్టు దేవస్థానానికి వెళ్లాడు. బుధవారం సెలవు రోజు కావడంతో రిజిస్ట్రేషన్ కోసం బాపురెడ్డి అక్కడే అలయం వద్ద ఉన్నాడు. తన ఆస్తిని ఆలయం పేరిట పట్టా చేయిస్తానని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను కోరాడు.

పారని పాచిక.. చిక్కని చిరుత

- మేకలను ఎరేసినా ఫలితం శూన్యం
- బోను దాకా వచ్చి వెళ్లిపోతున్న వైనం
- 'శంషాబాద్' పరిసరాల్లో గాలింపు

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో సంచరిస్తున్న చిరుతను బంధించేందుకు అటవీశాఖ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే 5 బోన్లు, 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఒకే ప్రాంతంలో చిరుత తిరుగాడుతున్నట్లుగా గుర్తించారు. అన్ని ట్రాప్ కెమెరాల్లో చిరుత దృశ్యాలు నమోదుకాగా మేకలను ఎరగా వేసినా అది మాత్రం బోను వరకు వచ్చి వెళ్లిపోతున్నది. నాలుగు రోజులుగా బోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. బోన్ దగ్గరికి వచ్చిపోతున్న దృశ్యాలు కెమెరాల్లో రికార్డయ్యాయని వెల్లడించారు. గత నెల 28న శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి గొల్లపల్లి వద్ద ఎయిర్‌పోర్ట్ ప్రహరీ నుంచి చిరుత దూకిన విషయం తెలిసిందే. ఈ చిరుత మహబూబ్‌నగర్ పరిసరాల నుంచి వచ్చి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దాని పిల్లలు కూడా ఇదే ప్రాంతంలో సంచరిస్తున్నట్లుగా అనుమానం ఉందన్నారు. జనాభా పెరగడం, అడవుల్లో జంతు ఆవాసాలు దెబ్బతినడం, వేట, నీరు దొరకని పరిస్థితి తలెత్తడం వల్లే చిరుతలు జనావాసాల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. ఉద్దేశపూర్వకంగా ఏ జంతువైనా అడవి నుంచి బయటకు రాదని, అడవుల్లో మానవ ప్రమేయం పెరగడం వల్లే ఇలాంటివి ఎదురవుతున్నాయని తెలిపారు.

నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ప్రశాంత్ ఏ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఏ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15
SVC శివశక్తి ఏ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
BR హైటెక్ - మదాపూర్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
వైజయంతి ఏ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ ఏ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సాయిరంగ ఏ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
రంగ ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
ఆరాధన ఏ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న ఏ/సి - కాటేదాన్ 11.00AM,6.00PM
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,2.00,5.00,7.50,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.00,3.15,6.30,9.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.20,3.35,6.50,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,2.45,6.00,9.15
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.15,4.30,7.45,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.30,1.45,7.35,10.50
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.30,2.45,6.00,9.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 12.15,3.30,6.45,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.40,1.55,7.45,11.00
PVR ఎస్2 - మల్లాపూర్ 11.30,2.45,6.00,9.15
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,4.10,7.25,10.40
INOX జి.వి.కె - మదీనాగూడ 11.453.00,6.15,9.30
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.20,3.30,6.45,10.10
INOX సత్యనారాయణ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,7.35,10.40
INOX అశోక - వై.జంక్షన్ 10.20,4.00,7.30,10.50
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.001.10,4.20,7.30,10.40
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.001.10,4.20,7.30,10.40
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.001.10,4.20,7.30,10.40
Cinepolis సుధ - శాలిబండ 1.00,4.107.20,10.30
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.50,1.20,4.20,7.25,10.30
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,3.10,6.20,9.30
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 12.00,3.10,6.20,9.30
మీరజ్ సినిమాస్ - చందానగర్ 12.00,3.10,6.20,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,3.10,6.20,9.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.00,3.10,6.20,9.30
AMR ఎఎంఆర్ - మౌలాలి 11.15,2.30,5.45,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,7.35,10.35
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.40
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.25,7.20,10.25
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30AM,7.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,4.35,7.40,10.40
సినీప్లానెట్ - కొంపల్లి 10.35,4.25,7.35,10.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,6.15PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15AM,6.30PM
లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట 11.15AM,6.15PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.30,4.15,7.00,10.00
MOVIETIME స్ప్రెమాల్ - సనత్‌నగర్ 6.30,9.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.00,1.30,4.30,7.15,10.30
బిబికె విజయలక్ష్మి - ఎల్బీనగర్ 11.30AM,10.00PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.30,1.30,4.30,7.40,10.45
జెపి ఏ/సి - చందానగర్ 10.25,1.35,4.20,7.20,10.20
cinemart సినీమార్ట్ - చందానగర్ 10.20,1.30,4.30,7.35,10.40

జెమిని ఏ/సి - వరంగల్
రాధిక ఏ/సి - వరంగల్
పివిఆర్ ఏస్2 సినిమాస్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
ఏషియన్ ముక్తాశ్రీనివాస్ - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
లలితమహల్ - నిజామాబాద్
ఏషియన్ గీతాశశిప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
SVC నటరాజ్ - నల్లగొండ
ఎవిడి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
SVC సూర్యకళామందిర్ - మహబూబాబాద్
SVC దేవి ఏ/సి - జనగాం
SVC పూర్ణ - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
ఎంఆర్ఆర్ అశ్విని - తొర్రూర్
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీరామ - సుల్తానాబాద్
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
బాలాజీ - జగిత్యాల
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
పరమేశ్వర - షాద్‌నగర్
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర - నారాయణపేట
దేవి 70 ఏ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట
మెట్రో సినీప్లెక్స్ - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
విమల్ ఏ/సి - సిరిసిల్ల
వి.శాంతి - కామారెడ్డి
సినీమ్యాక్స్ ఏ/సి - మెదక్
వసుంధర - భువనగిరి
SVC జెమిని - మంచిర్యాల
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC శ్రీతిరుమల - తాండూరు
లక్ష్మి ఏ/సి - మెట్‌పల్లి
శ్రీనివాస ఏ/సి - పెద్దపల్లి
మురళి డీలక్స్ - జమ్మికుంట
అన్నపూర్ణ - హుజూరాబాద్
శ్రీనివాస్ ఏ/సి - వనపర్తి
రాఘవ - మిర్యాలగూడ
సినీమ్యాక్స్ - వికారాబాద్
మణికంఠ ఏ/సి - చేవెళ్ల
శ్రీనివాస ఏ/సి - కోదాడ
బాలాజీ ఏ/సి - సిద్దిపేట్
ఊర్వశి ఏ/సి - భూపాలపల్లి
అమృత ఏ/సి - హన్మకొండ
జయశ్రీ ఏ/సి - నర్సంపేట్
మహేశ్వరి - బాన్సువాడ
రుక్మిణి ఏ/సి - సంగారెడ్డి
బాలాజీ ఏ/సి - బెల్లంపల్లి
సంతోష్ ఏ/సి - గద్వేల్
శ్రీరమణ - నాగర్‌కర్నూల్
తిరుమల ఏ/సి - ములుగు
అశోక ఏ/సి - కల్వకుర్తి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
మహేశ్వరి - జహీరాబాద్
బాలాజీ ఏ/సి - సత్తుపల్లి
సుజన ఏ/సి - చిట్యాల
లక్ష్మీశ్రీనివాస ఏ/సి - మధిర
సాయిబాబా - హుజూర్‌నగర్
సత్యభాస్కర్ - మణుగూర్
జ్యోతి ఏ/సి - సదాశివపేట్
అలంకార్ ఏ/సి - సూర్యాపేట్
తిరుమల ఏ/సి - నిర్మల్
రామకృష్ణ ఏ/సి - నకిరేకల్
పద్మనాభ ఏ/సి - రాయచూర్
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్
కొడాలిసంగమేశ్వర - సింధనూర్
కనకదుర్గ ఏ/సి - గంగావతి